# శనివారమే ముహూర్తం



నాని కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'సరిపోదా శనివారం'. వివేక్ ఆత్రేయ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని డీవీవీ దానయ్య, కల్యాణ్ దాసరి నిర్మిస్తున్నారు. ఆగస్ట్ 29న పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది. గురువారం రిలీజ్ చేసిన కొత్త పోస్టర్‌లో నాని పవర్ ప్యాక్డ్ యాక్షన్ మోడ్‌లో కనిపిస్తున్నారు. చేతిలో ఆయుధం ధరించి రగ్గడ్ లుక్‌లో ఉన్న ఈ పోస్టర్ అందరిలో ఆసక్తిని పెంచుతున్నది. కొద్ది రోజుల క్రితం విడుదల చేసిన స్పెషల్ గ్లింప్స్‌లో నానిని పోలీస్ అధికారి సూర్యగా పరిచయం చేశారు. కేవలం శనివారాల్లో మాత్రమే తన ప్రత్యర్థులను అంతమొందించే వ్యక్తిగా ఆయన పాత్ర కొత్త పంథాలో ఉంటుందని మేకర్స్ తెలిపారు. ప్రియాంక అరుళ్‌మోహన్, సాయికుమార్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి జేక్స్ బిజోయ్ సంగీతాన్నందిస్తున్నారు.

# ఆ పాత్రలకు అంగీకరించను!



సినిమా పాత్రల ఎంపికలో తనకు కొన్ని పరిమితులు ఉన్నాయని చెప్పింది అగ్ర కథానాయిక జాన్వీ కపూర్. ఎంత పెద్ద సినిమాలో అవకాశం వచ్చినా సరే జుట్టు లేకుండా కనిపించే పాత్రను అస్సలు అంగీకరించనని స్పష్టం చేసింది. ఈ భామ నటించిన తాజా చిత్రం 'ఉలఝ్' త్వరలో విడుదలకానుంది. ఈ సందర్భంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో పాత్రల పరంగా తాను విధించుకున్న పరిమితుల గురించి వివరించింది. ఆమె మాట్లాడుతూ 'ఛాలెంజింగ్ రోల్స్ చేయడానికి సిద్ధంగా ఉన్నా. అయితే జుట్టు లేకుండా నటించడానికి అస్సలు ఇష్టపడను. 'ఉలఝ్' సినిమాలో పాత్రపరంగా కొంత జుట్టు కట్ చేసుకోవాలని దర్శకుడు కోరితే సున్నితంగా తిరస్కరించా. నా తొలి చిత్రం 'ధడక్'లో జుట్టు కత్తిరించుకుంటే అమ్మ కోప్పడింది. ఎలాంటి పాత్ర చేసినా సరే, జుట్టు మాత్రం కట్ చేసుకోవద్దని సలహా ఇచ్చింది. అమ్మకు నా జుట్టు అంటే చాలా ఇష్టం. వారానికి రెండుసార్లు ఆయిల్ రాసి కేశ సంరక్షణ గురించి ఎన్నో విషయాలు చెప్పేది. అమ్మ మీద ఇష్టంతో హెయిర్ కట్ చేసుకోవద్దని నిర్ణయించుకున్నా.' అని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం జాన్వీ కపూర్ తెలుగులో ఎన్టీఆర్, రామ్‌చరణ్ చిత్రాల్లో కథానాయికగా నటిస్తున్నది.

# కొత్త కాన్సెప్ట్‌తో బడ్డీ తీశాం



'ఏదైనా కొత్త పాయింట్‌తో సినిమా చేద్దామని ఎదురుచూస్తున్న సమయంలో 'బడ్డీ' కథ విన్నాను. చాలా బాగా నచ్చింది. ఇందులో నేను పైలెట్ పాత్రలో కనిపిస్తా. నా క్యారెక్టర్ పవర్‌ఫుల్‌గా ఉంటుంది' అన్నారు అల్లు శిరీష్. ఆయన హీరోగా నటించిన తాజా చిత్రం 'బడ్డీ' నేడు ప్రేక్షకుల ముందుకురానుంది. శామ్ ఆంటోన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని కేఈ జ్ఞానవేల్ రాజా నిర్మించారు. ఈ సందర్భంగా గురువారం అల్లు శిరీష్ పాత్రికేయులతో ముచ్చటించారు.

- దర్శకుడు శామ్ ఆంటోన్ ఈ కథ చెప్పడానికి నా దగ్గరకొచ్చినప్పుడు.. తమిళంలో 'టెడ్డీ' మూవీ వచ్చింది.. హాలీవుడ్‌లో కూడా ఆ కాన్సెప్ట్‌తో సినిమా ఉందని గుర్తుచేశాను. కథ విన్నాక వాటి కంటే చాలా భిన్నంగా అనిపించింది. టెడ్డీబేర్‌కు ప్రాణం రావడం అనే ఒక్క పాయింట్‌ను మాత్రమే దర్శకుడు 'టెడ్డీ' మూవీ నుంచి తీసుకున్నాడు. మిగతాదంతా కొత్త కథ. యాక్షన్, ఎమోషన్ అంశాలతో ఆకట్టుకుంటుంది.
- తెలుగువాళ్లు సినిమా లవర్స్. ఇప్పటికీ థియేటర్స్‌లోనే సినిమాలను ఎంజాయ్ చేస్తారు. టికెట్ రేట్లు ఎక్కువగా ఉండటం చేత చాలా మంది సెకండ్ వీక్‌లో సినిమాలకు వెళ్తున్నారు. అందుకే అందరికి అందుబాటు ధరల్లో 'బడ్డీ' చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నాం. తొలుత ఈ చిత్రాన్ని గత డిసెంబర్‌లోనే విడుదల చేయాలని ప్లాన్ చేశాం. గ్రాఫిక్స్ వర్క్‌లో క్వాలిటీ కోసం చాలా టైమ్ తీసుకున్నాం. అందుకే రిలీజ్ లేట్ అయింది.
- ఈ సినిమాలో కొంతపార్ట్ లవ్ స్టోరీ కూడా ఉంటుంది. నాలుగు మేజర్ యాక్షన్ సీక్వెన్సెస్ హైలైట్‌గా అనిపిస్తాయి. మూడువేలకు పైగా సీజీ షాట్స్‌తో ఈ సినిమాను రూపొందించాం. బొమ్మకు ప్రాణం వస్తే ఎలా ఉంటుందనే పాయింట్ మీద ఈ సినిమా నడుస్తుంది. కాబట్టి ఇంటర్నేషనల్ స్టాండర్స్‌తో సీజీ షాట్స్ తీశాం. హిప్‌హాప్ తమిళ సంగీతం, బీజీఎమ్ మరోస్థాయిలో ఉంటుంది. నేను ఒకేసారి రెండుమూడు సినిమాలు చేయడాన్ని ఇష్టపడను. అందుకే నా సినిమాలు ఆలస్యం అవుతున్నాయి. తదుపరి చిత్ర వివరాల్ని త్వరలో తెలియజేస్తా.

# ఇదొక భావోద్వేగ ప్రయాణం



'ఇందులో నేను ఇంట్రావర్ట్. పేరు సిద్ధు. చాలా కాంప్లెక్స్ క్యారెక్టర్. సెటిల్డ్‌గా పెర్‌ఫామ్ చేయాలి. తొలి సినిమాకే ఇంత మంచి పాత్ర దొరకడం అరుదు. అందుకే చాలెంజ్‌గా తీసుకుని చేశాను. ఇదొక భావోద్వేగ ప్రయాణం. ప్రేక్షకులకు చక్కని అనుభూతిని పంచే సినిమా అవుతుంది' అని యువహీరో కృష్ణవంశీ అన్నారు. ఆయన కథానాయకుడిగా పరిచయం అవుతున్న చిత్రం 'అలనాటి రామచంద్రుడు'. మోక్ష కథానాయిక. చిలుకూరి ఆకాశ్‌రెడ్డి దర్శకుడు. హైమావతి, శ్రీరామ్ జడపోలు నిర్మాతలు. నేడు సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరో కృష్ణవంశీ విలేకరులతో ముచ్చటించారు. 'మాది కడప. సినిమాలంటే పిచ్చి. ముఖ్యంగా బాలయ్య, తారక్, ప్రభాస్‌ల మాస్ సినిమాలంటే ఇంకా పిచ్చి. ఫస్ట్‌డే ఫస్ట్‌షో చూడాల్సిందే. కాలేజ్‌టైమ్‌లో షార్ట్‌ఫిలింస్ కూడా చేశా. ఇంజినీరింగ్ చేశా. క్యాంపస్ ప్లేస్‌మెంట్ వచ్చింది. సినిమాలకోసం వదిలేశా. వైజాగ్ సత్యానంద్ దగ్గర నటనలో శిక్షణ తీసుకున్నా. హైదరాబాద్ వచ్చి ప్రయత్నాలు మొదలుపెట్టా. దర్శకుడు ఆకాశ్‌కి నా ఆడిషన్ నచ్చింది. ఈ అవకాశం నాకు దక్కింది. ప్రేక్షకులకు అద్భుతమైన అనుభూతిని పంచే మంచి కథను దర్శకుడు ఆకాశ్ రాసుకున్నారు. అంతే అద్భుతంగా తీశారు కూడా. హీరోయిన్ మోక్ష మంచి నటి. గొప్పగా నటించింది. సాంకేతికంగా కూడా సినిమా బావుంటుంది. ఇంత గొప్ప అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు, సపోర్ట్ చేసిన దిల్‌రాజుగారికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను' అన్నారు యువహీరో కృష్ణవంశీ.

# నాన్న కోలుకుంటున్నారు



సీనియర్ తమిళ నటుడు చారుహాసన్ అస్వస్థతకు గురయ్యారు. చెన్నయ్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో ఆయన చికిత్స తీసుకుంటున్నారు. చారుహాసన్ వయసు 93ఏండ్లు. అగ్రనటుడు కమల్‌హాసన్‌కి ఆయన స్వయానా అన్నయ్య. నటి సుహాసినికి తండ్రి. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తండ్రి చారుహాసన్‌తో తానున్న ఫొటోని రీసెంట్‌గా సుహాసినీ షేర్ చేశారు. 'నాన్నకు ట్రీట్‌మెంట్ జరుగుతున్నది. కోలుకుంటున్నారు. డాక్టర్స్ చాలా కేర్ తీసుకుంటున్నారు. త్వరలోనే ఆయన మళ్లీ మనతో లైఫ్ లీడ్ చేస్తారని ఆశిస్తున్నా.' అని ఫొటోతో పాటు పేర్కొన్నారు సుహాసిని. తమ్ముడు కమల్‌హాసన్ మాదిరిగానే చారుహాసన్ కూడా జాతీయ నటుడు. వివిధ భాషల్లో మంచి పాత్రల్ని పోషించారాయన. శుభోదయం, దళపతి, అంకురం, శాంతి-క్రాంతి, నేటి సిద్ధార్థ, మాతృదేవోభవ చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు కూడా చారుహాసన్ చేరువయ్యారు. చారుహాసన్ దర్శకుడు కూడా. పుదియ సంగమం, ఐపీసీ 215.. ఆయన దర్శకత్వం వహించిన చిత్రాలు. ప్రస్తుతం చారుహాసన్ కోలుకుంటున్నారట. నేడో, రేపో డిశ్చార్జ్ చేసే అవకాశం కూడా ఉందని సమాచారం.



# సమకాలీన సమస్యలే ఇతివృత్తంగా..

మెడికో థ్రిల్లర్ కథాంశంతో ఓ చిత్రం రూపొందుతున్నది. ఇంకా పేరు నిర్ధారించని ఈ సినిమాకు అశ్విన్‌బాబు కథానాయకుడు. ఎం.ఆర్.కృష్ణ దర్శకుడు. టి.గణపతిరెడ్డి నిర్మాత. గురువారం హీరో అశ్విన్‌బాబు పుట్టినరోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ చిత్రబృందం ఓ స్పెషల్ పోస్టర్‌ని విడుదల చేసింది. సినిమా కాన్సెప్ట్‌ని తెలిపేలా పోస్టర్‌ని డిజైన్ చేసినట్టు తెలుస్తున్నది. హైదరాబాద్, వైజాగ్, కొడైకెనాల్‌ల్లో 75శాతం షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రాన్ని ఈ ఏడాది చివర్లో విడుదల చేయనున్నట్టు మేకర్స్ తెలిపారు. రియా సుమన్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో అయేషా ఖాన్, మురళీశర్మ, సచిన్ ఖేడేకర్, అజయ్, వీటీవీ గణేశ్ తదితరులు ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి కెమెరా: ఎం.ఎన్.బాల్‌రెడ్డి, సంగీతం: గౌరహరి, నిర్మాణం: అరుణశ్రీ ఎంటర్‌టైన్‌మెంట్స్.

# వాటన్నింటికీ సమాధానమిస్తుంది



' 'విరాజి' ఒక మంచి సస్పెన్స్ థ్రిల్లర్. మెంటల్ ఆసుపత్రి దగ్గర కొద్ది మంది ఉంటారు. వారి దగ్గరకు ఆండీ వస్తాడు. అతను వచ్చాక గందరగోళం మొదలవుతుంది. అదేంటి అనేది తెరపై చూడాలి. ఈ కథలో అంతర్లీనంగా సందేశం ఉంటుంది. ఇందులో నా లుక్ చూసి రకరకాల కామెంట్స్ చేస్తున్నారు. వాటన్నింటికీ సమాధానం రేపు సినిమా చెబుతుంది. ఈ పాత్ర చేసినందుకు గర్విస్తున్నా.' అని వరుణ్‌సందేశ్ అన్నారు. ఆయన కథానాయకుడిగా ఆద్యంత్ హర్ష దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'విరాజి'. మహేంద్రనాథ్ కూండ్ల నిర్మాత. శుక్రవారం సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా వరుణ్‌సందేశ్ విలేకరులతో ముచ్చటించారు. 'ఇందులో రెండు డిఫరెంట్ కలర్స్ హెయిర్ స్టయిల్, ముక్కుపుడక, టాటూస్‌తో వైరైటీగా కనిపిస్తా. ఈ సినిమా చేస్తున్నప్పుడు మేకోవర్ కోసమే ఎక్కువ కష్టపడ్డాను. ఆ గెటప్‌లోకి మారడానికే గంటల సమయం పట్టేది. రీసెంట్‌గా సినిమా చూశా. నిజంగా భావోద్వేగానికి లోనయ్యా. నా భార్య వితిక కూడా అలాగే ఫీలయ్యింది. ఇందులో నా పాత్ర సగం ఇంగ్లిష్, సగం తెలుగు మాట్లాడుతుంది. సస్పెన్స్, థ్రిల్లర్, హారర్ ఎలిమెంట్స్‌తో పాటు డ్రామా, ఎమోషన్స్ కూడా ఈ కథలో ఉన్నాయి. చాలా ట్విస్ట్‌లు కూడా ఉంటాయి. కొత్తదనం కోరుకునే ప్రేక్షకులకు 'విరాజి' విందు భోజనం లాంటి సినిమా' అని వరుణ్‌సందేశ్ చెప్పారు.



# లెక్కల మాస్టారు చాణక్యవర్మ

నివేత థామస్, ప్రియదర్శి, విశ్వదేవ్, గౌతమి, భాగ్యరాజ్ ప్రధాన పాత్రధారులుగా రూపొందుతోన్న కాన్సెప్ట్ ఓరియెంటెడ్ మూవీ '35-చిన్న కథ కాదు'. ఈ చిత్రానికి నందకిశోర్ ఈమని దర్శకుడు. రానా దగ్గుబాటి, సృజన్ యరబోలు, సిద్ధార్థ్ రాళ్లపల్లి నిర్మాతలు. ఈ నెల 15న సినిమా పాన్‌ఇండియా స్థాయిలో విడుదల కానుంది. ప్రమోషన్‌లో భాగంగా ఇప్పటివరకూ విడుదల చేసిన ప్రచార చిత్రాలకు మంచి స్పందన లభించిందని మేకర్స్ ఆనందం వెలిబుచ్చారు. ఇందులో 'లెక్కల మాస్టారు ఎం.చాణక్యవర్మ'గా విభిన్నమైన పాత్రలో ప్రియదర్శి నటిస్తున్నారు. గురువారం ఆయన పాత్రను పరిచయం చేస్తూ ఒక స్పెషల్ గ్లింప్స్‌ని మేకర్స్ విడుదల చేశారు. లెక్కల మాస్టారుగా ప్రియదర్శి కేరక్టర్ చాలా ఆసక్తిగా ఉంటుందని, ఆయన లుక్, నటన నేచురల్‌గా అనిపిస్తాయని మేకర్స్ చెబుతున్నారు. ఇందులో స్కూల్ ఎపిసోడ్స్ ప్రధాన ఆకర్షణగా నిలువనున్నాయని వారు తెలిపారు. ఈ చిత్రానికి కెమెరా: నికేత్ బొమ్మి, సంగీతం: వివేక్ సాగర్, నిర్మాణం: సురేశ్ ప్రొడక్షన్స్, ఎస్ ఒరిజినల్స్, వాల్టెయిర్ ప్రొడక్షన్స్.

**పల్లెటూరి** నేపథ్యంలో సాగే కథాంశంతో రూపొందుతోన్న చిత్రం 'పొట్టేల్'. యువచంద్రకృష్ణ, అనన్య నాగళ్ల జంటగా నటించారు. సాహిత్ మోత్ఖూరి దర్శకుడు. నిశాంక్‌రెడ్డి కుడితి, సురేశ్‌కుమార్ సడిగె నిర్మాతలు. నిర్మాణం పూర్తి చేసుకున్న ఈ చిత్రం త్వరలో విడుదల కానుంది. గురువారం అనన్య నాగళ్ల పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ స్పెషల్ పోస్టర్ విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో పల్లెటూరి అమ్మాయి బుజ్జమ్మగా అనన్య చాలా నేచురల్ లుక్‌లో కనిపిస్తున్నది. ఇందులో నటనకు అవకాశం ఉన్న మంచి పాత్రను అనన్య పోషించిందని మేకర్స్ చెబుతున్నారు. అజయ్ పవర్‌ఫుల్ పాత్ర పోషిస్తున్న ఈ చిత్రంలో ప్రియాంకశర్మ, తనస్వి చౌదరి, నోయల్‌సీన్, తదితరులు ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి కెమెరా: మోనిష్ భూపతిరాజు, సంగీతం: శేఖర్‌చంద్ర.

# పల్లెటూరి బుజ్జమ్మగా










